మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక


విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :130 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 06-10-2024 పేజీలు :4 వెల : 2రూ

# దేశానికి రోల్ మోడల్‌గా 'భూమాత'..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో ధరణి ప్లేస్‌లో భూమాత పోర్టల్ రానుంది. అతి త్వరలోనే భూమాత పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికే రోల్ మోడల్‌గా భూమాత ఉండబోతోందన్నారు పొంగులేటి. ధరణి సమస్యలకు చెక్ పెట్టేలా.. అందరికి భద్రత కల్పిస్తూ భూమాత రానున్నట్లు వెల్లడించారు.ధరణి మాడ్యుల్స్, టెక్నికల్? ఇబ్బందులు లేకుండా భూమాత పోర్టల్? తీసుకురానుంది రేవంత్ సర్కార్. ఇప్పటివరకూ ఒక్కసారి అప్లికేషన్ ?తిరస్కరణకు గురైతే, అప్పిలేట్ అవకాశం లేకుండా సివిల్ ?కోర్టుకు వెళ్లాల్సి ఉండేది. అయితే, కొత్త చట్టంలో ఈ విధానానికి చెక్? పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవస్థను కూడా ఆన్‌లైన్?లో చేపట్టాలని భావిస్తున్నట్లు సమాచారం.గత ప్రభుత్వం హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లో సమస్యలు ఉన్నాయని గుర్తించిన రేవంత్ ప్రభుత్వం.. వాటి పరిష్కారంపై దృష్టి సారించింది. ధరణిలో సమస్యలు, మార్పులు–చేర్పులు ఇతర అంశాలపై ప్రత్యేక కమిటీ వేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. సవరణలపై కొత్త సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీనిపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించారు. దీంతో కమిటీ నివేదిక ఆధారంగా సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకుని కొత్తగా భూమాత పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది రేవంత్ సర్కార్. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్ ప్రక్షాళనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుంది. ఈ క్రమంలోనే.. ధరణి సమస్యల పరిష్కారానికి కమిటీ కూడా స్పెషల్ డ్రైవ్‌లో వచ్చిన అప్లికేషన్లపై సమీక్షించింది. ధరణి డ్రైవ్‌లో పరిష్కరించిన దరఖాస్తులపైనా చర్చించింది. ధరణి కమిటీ అధ్యయనం తర్వాత పూర్తి స్థాయి భూసమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడుతోంది. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు.

# మేఘా ప్రస్థానంలో ఇదో మైలు రాయి..



**నమస్తే హైదరాబాద్ :** మహారాష్ట్రలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మేఘా ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (%వీజు×టా%) ఆధ్వర్యంలో 404 సోలార్ విద్యుత్ ప్లాంట్ల ద్వారా 1880 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. ఈ విద్యుత్ మహారాష్ట్రలోని తొమ్మిది జిల్లాలోని అన్నదాతలకు ప్రయోజనకరంగా మారనుంది. ఈ విద్యుత్‌ను రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం వినియోగించుకోనున్నారు. ఈ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో అధునాతన మోనోపార్క్ 550 డబ్ల్యూపీ సోలార్

2లో

# కేటీఆర్ సంచలన నిర్ణయం



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు రసవత్తవరంగా మారాయి. హైడ్రా కూల్చివేతలతో పాటు ఇటీవల మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. అయితే.. ఈ గొడలన్నింటి మధ్య రైతుల రుణమాఫీ అంశం మరుగున పడిపోతుండటంతో.. ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నిరసన దీక్షలు చేపడుతోంది. ఇటు మూసీ, హైడ్రా బాధితులకు అండగా ఉండటంతో పాటుగానే.. అటు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే.. ఈరోజు (అక్టోబర్ 05న) రంగారెడ్డి జిల్లా కందుకూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రైతు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని.. కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం వచ్చిన వెంటనే.. మొదటి సంతకం రైతు రుణమాఫీ ఫైలు మీద పెడతానంటూ ఊదరగొట్టి.. తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడిస్తాం అప్పుడిస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆలస్యం చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఆలస్యమైన పూర్తిగా చేశారా అంటే అదీ లేదని..10 నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తిగా చేయలేదని ఆరోపించారు. అవే కాకుండా.. రైతు బోనస్ పేరుతో రూ.500 ఇస్తామని చెప్పారని... రైతు భరోసా పేరిట ఏటా రూ.15 వేలు ఇస్తామని మాట ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పుడు ఆ రైతు బంధు లేదూ.. రైతు భరోసా లేకుండా చేశారని మండిపడ్డారు.

# సావర్కర్‌పై వ్యాఖ్యల వివాదం..



**నమస్తే హైదరాబాద్ :** పరువు నష్టం దావా కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మహారాష్ట్రలోని పుణె ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. లండన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై అభ్యంతరక వ్యాఖ్యలు చేసినట్లుగా ఆయన ముని మనవడు సత్యకి సావర్కర్ గత ఏడాది పుణెలోని ఓ కోర్టులో పరువు నష్టం దావా దాఖలు చేశారు. హిందుత్వ సిద్ధాంతాలకు సంబంధించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ కేసును జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు బదిలీచేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు అక్టోబర్ 23న కోర్టు ఎదుట అక్టోబర్ 23న హాజరుకావాలని శుక్రవారం ఆదేశించింది.ఐదారుగురు మిత్రులతో కలిసి ఓ ముస్లిం వ్యక్తిపై దాడి చేసి తాను సంతోషించినట్లు సావర్కర్ తన పుస్తకంలో పేర్కొన్నట్లు లండన్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. రాహుల్ గాంధీ చెప్పినట్లు సావర్కర్ జీవితంలో అలాంటి ఘటనన జరగలేదని సత్యకి సవార్కర్ స్పష్టంచేశారు. అలాంటిది ఏదీ సావర్కర్ తన పుస్తకాల్లో ఎక్కడా రాయలేదని స్పష్టంచేశారు. దురుద్దేశపూర్తకంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై ఈ వ్యాఖ్యలు చేశారంటూ అభ్యంతరం వ్యక్తంచేశారు. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై విచారణ జరిపిన పూణె పోలీసులు.. సావర్కర్‌పై రాహుల్ గాంధీ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం వాస్తవమేనంటూ కోర్టుకు నివేధిక సమర్పించారు. దీన్ని పరిగణలోకి తీసుకున్న కోర్టు.. దీనిపై అక్టోబర్ 23న కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలంటూ రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసినట్లు సత్యకి సావర్కర్ తరఫు న్యాయవాది సంగ్రామ్ కోలాట్కర్ తెలిపారు

# ఆనంద్ మహీంద్రా ఫిదా..!



**నమస్తే హైదరాబాద్ :** దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తల్లో ఒకరైన ఆనంద్ మహీంద్రా అంటే తెలియని వారు దాదాపు ఎవరూ ఉండరనే చెప్పాలి. వ్యాపారంతో పాటు సోషల్ మీడియాలోనూ ఆయన ఎప్పుడూ చురుకుగా ఉంటారు. తన అభిప్రాయాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ప్రజలతో పంచుకుంటుంటారు. వినూత్నంగా ఆలోచన చేసి కొత్త ఆవిష్కరణలు చేసే వారి పట్ల మరింత ఆసక్తిగా ఉంటారు. అలాంటి వారి వివరాలు పోస్టు చేస్తూ వారి గురించి మాట్లాడుతుంటారు. తాజాగా ఆనంద్ మహీంద్రా చేసిన

2లో

# ఇక నుంచి దూకుడు పెంచనున్న 'హైడ్రా'..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లో అక్రమార్కులను హడలెత్తిస్తోన్న హైడ్రా.. ఇక నుంచి టాప్ గేర్‌లో దూసుకుపోనుంది. ఇప్పటికే.. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలపైకి హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లి నేలమట్టం చేయగా.. ఇప్పుడు ఆ హైడ్రాకు ప్రభుత్వం చట్టబద్దత కల్పిస్తూ మున్సిపల్ చట్టంలో మార్పులు చేసింది. ఈ క్రమంలోనే.. హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు శనివారం (అక్టోబర్ 05న) రోజున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. అంతకుముందు.. హైడ్రా ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. పురపాలక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివృత్తి చేశారు. దీంతో.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హైడ్రా ఆర్డినెన్స్‌కు ఆమోద ముద్ర వేశారు. జీహెచ్ఎంసీ చట్టంలో సవరణకు గవర్నర్ జిష్ణుదేవ్ ఆమోదం తెలపగా.. ఇప్పటికే అమల్లో ఉన్న చట్టంలో కొత్తగా 374(బి) సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని పనులకు చట్టబద్ధత లభించినట్టయింది. కాగా.. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టం చేయనున్నారు. అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా మారనుంది.అయితే.. హైదరాబాద్ పరిధిలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను కాపాడటమే లక్ష్యంగా.. రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రాను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జులై 19వ తేదీన ఈ హైడ్రాను జీవో నెంబర్ 99 ద్వారా ఏర్పాటు చేశారు. ఈ జీవో నెంబర్ 99 ప్రకారం.. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో పరిధిలో.. ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చింది ప్రభుత్వం. ఆ తర్వాత హైడ్రాకు క్రమంగా అధికారాలను పెంచుకుంటూ వచ్చింది. హైడ్రాకు ప్రత్యేక అధికారాలతో పాటు సిబ్బందిని కూడా అదే స్థాయిలో నియమించాలని నిర్ణయించింది. ఈమేరకు 169 మంది అధికారులను నియమించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే.. హైడ్రా చేపట్టిన కూల్చివేతల నేపథ్యంలో చాలా మంది బాధితులు.. హైకోర్టును ఆశ్రయించారు. అయితే.. హైడ్రాకు ఉన్నత న్యాయస్థానం పలు ప్రశ్నలు సంధించింది. ఏకంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ధర్మాసనం ప్రశ్నించటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే.. హైడ్రాకు ఆర్డినెన్స్‌కు గవర్నర్ కూడా ఆమోదించటంతో.. ఇకపై హైడ్రా మరింత దూకుడు ప్రదర్శించనుంది.

# మేఘా ప్రస్థానంలో ఇదో మైలు రాయి..

ప్యానెల్స్‌ను ఎంఈఐఎల్ వినియోగించింది. అదేవిధంగా వీటి పని తీరును పర్యవేక్షించేందుకు తొలిసారిగా రిమోట్ మానిటరింగ్ సిస్టం (ఆర్ఎంఎస్)ను ప్రవేశపెట్టారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో ముందుండే ఎంఈఐఎల్ ఈ సోలార్ ప్లాంట్ల లో 275 కిలో వాట్ ఇన్వెర్టర్లు, సూర్యుడి నుంచి అధిక వేడిని సంగ్రహించేలా స్వింగ్ మోటార్లు ఈ ప్లాంట్ లలో వినియోగిస్తోంది. రైతుల ప్రయాజనార్ధం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తాన్ మహాభియాన్ (పీఎంకుసుమ్) పథకం కింద ఈ సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఎంఈఐఎల్ ఏర్పాటు చేస్తోంది. రైతులకు నిరంతరాయంగా విద్యుత్ ను సరఫరా చేసేందుకు మహారాష్ట్రలోని శంభాజీనగర్, కొల్హాపూర్, సతారా, అకోలా, బుల్దనా, వాషిమ్, జాల్నా, జల్‌గావ్, నాందేడ్ ల్లాల్లో ఏర్పాటు చేసే 404 సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా 1880 మెగా వాట్ల విద్యుత్ ను ఎంఈఐఎల్ ఉత్పత్తి చేస్తుంది. వీటిలో దొండల్గావ్ , భామని బి కె , హరోలి, జలాలాబాద్, పాల్సి బికె ప్లాంట్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఈ సోలార్ విద్యుత్ ప్లాంట్లను రాష్ట్ర, జాతీయ సౌర ఇంధన సమాచార కేంద్రాలతో అనుసంధానించి నిత్యం పర్యవేక్షిస్తారు.

# ఆనంద్ మహీంద్రా ఫిదా..!


ఒక పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. పీహెచ్‌డీ చేస్తూ చికెన్ పకోడీ అమ్ముతున్న యువకుడి వీడియోపై ఆయన స్పందించారు. ఓ వీదేశీ యువకుడు షేర్ చేసిన ఈ వీడియోపై ఆనంద్ మహీంద్రా ఏమన్నారంటే..చెన్నైలో చికెన్ పకోడి అమ్ముతూనే పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థి వీడియోను మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా రీ షేర్ చేశారు. సదరు విద్యార్థిపై ఓ విదేశీయుడు చేసిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ వీడియోలో ఆ కుర్రాడు విదేశీయుడి ఫోన్ తీసుకున్నప్పుడు.. తన ఫుడ్ స్టాల్ గురించి చూపిస్తున్నాడు అనుకున్నాడు. కానీ, ఆ కుర్రాడు తన రీసెర్చ్ పేపర్లను గర్వంగా చూపించాడు. యూనిక్ ఇండియన్ అంటూ ఆనంద్ మహింద్రా ఆ యువకుడిని అభినందించారు.

# బైరి శ్రీనివాస్ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



కాజిపేట్ అక్టోబర్ 5 (నమస్తే హైదరాబాద్ ) గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్ భవాని నగర్ కాలని మాజీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బైరి శ్రీనివాస్ మరణించడంతో వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఉ ప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంట 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, 47 డివిజన్ అధ్యక్షులు అస్గర్,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్, సిలువేరు విజయ భాస్కర్,రాజ్ కుమార్, పోగుల శ్రీనివాస్, బిక్షపతి, తిరుపతి శ్రీనివాస్, మాతంగి స్వామి, భుషపాక శ్రీనివాస్, వాసు, దార్ల రాజ్ కుమార్,మరియు ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యస్.సి.వర్గీకరణ అమలుపై మాజీ సిఎం మౌనం విడాలి..!



కాజీపేట అక్టోబర్ 5 (నమస్తే హైదరాబాద్) ఎస్సీ వర్గీకరణ అమలుపై మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ మౌనం వీడాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యస్.సి.వర్గీకరణ అమలులో తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలకు 12% రిజర్వేషన్ అమలు కొరకు మరియు జిల్లాలను యూనిట్ గా తీసుకొని యస్.సి.వర్గీకరణ చేసే విదానంలో ప్రతిపక్ష నేత,మాజీ ముఖ్యమంత్రి కె.చెంద్రశేఖర్ రావు మోనం వీడి,యస్.సి.వర్గీకరణపై మాట్లాడాలని కోరారు.త్వరలో యస్.సి.వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగే విధంగా కృషి చేయటానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుస్తామని తెలిపారు.రాష్ట్రంలోని మాదిగ సంఘాల నాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

# అన్నపూర్ణ మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు



కాజిపేట్ అక్టోబర్ 5 (నమస్తే హైదరాబాద్ ) కాజీపేట విష్ణుపురి శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా నేడు మూడవ రోజు అన్నపూర్ణ మాతగా దర్శమిచ్చారు ఈ సందర్భంగా దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక లలిత పారాయణం దేవి పారాయణం పూజలు నిర్వహించారు అనంతరం సామూహిక కుంకుమ పూజలు విశేష రీతుల్లో పూజలు మూలమంత్ర హోమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నదానం జరిగింది కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హఫీజ్ పెట్ లో హా సీసీ రోడ్డు పనులకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) శేరిలింగంపల్లి హానియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు హాపీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే హాఅరెకపూడి గాంధీ తెలిపారు.శనివారం నియోజకరవర్గం హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో రూ. 4 కోట్ల 31 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు డీసీ హామోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ హాకార్పొరేటర్ హా పూజిత జగదీశ్వర్ గౌడ్ హాలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే హాగాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుశక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హానాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండల డీజే సౌండ్స్ యూనియన్ అధ్యక్షుడిగా భూక్య సుధాకర్ నాయక్

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతనంగా డీజే సౌండ్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా మొండిచింత తండా గ్రామానికి చెందిన భూక్య సుధాకర్ నాయక్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్న డీజే సౌండ్స్ యూనియన్ సభ్యులు, ఉపాధ్యక్షుడిగా మహేష్, కార్యదర్శిగా సతీష్ ను ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా, భూక్య సుధాకర్ నాయక్ మాట్లాడుతూ, మండల డీజే సౌండ్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, మేము ఇదే డీజే సౌండ్స్ వృత్తిపై జీవనాధారం కొనసాగిస్తున్నామని, గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలు డీజే వినియోగంపై నిషేధం వార్తలు వస్తున్న క్రమంలో ,డీజే వృతిపై ఆధారపడుతున్నమని తెలిపారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రాలను సందర్శించిన కేరళ బృందం



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం లోని చారిత్రిక నేపథ్యం కలిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుద పోరాట యోధులు షేక్ బందగి, తాను నాయక్, దొడ్డి కొమురయ్య. ప్రాంతాలను సందర్శించి జాటోతు దర్గా నాయక్ ను సన్మానించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ ,పాలకుర్తి మండల కార్యదర్శి మాచర్ల సారయ్య. చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్. ఎస్ డబ్ల్యూ యు ఎఫ్ జిల్లా నాయకులు జె నాగేశ్వరరావు. రాయల శ్రీనివాసరావు. జక్కంపూడి కృష్ణ కేరళ బృందానికి నాటి చరిత్రను వివరించారు, శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,తెలంగాణ సాయుధ పోరాటం పురిటి గడ్డను చూసి వారి హృదయం పులకించి పోయిందని తెలిపారు. సాయిధ పోరాటం ప్రపంచ చరిత్ర పుటల్లో లిఖిం బడ్డదన్నారు. సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల వైపు దేశం ఎదురు చూస్తుందన్నారు. ఎర్రజెండా రాజ్యం వస్తేనే దేశంలో ప్రజలు బ్రతుకులు మారుతాయి అని. ఎర్రజెండా రాజ్య స్థాపన కోసం వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు నిర్వహించాలన్నారు. రజాకారులను భూస్వాములను తరిమికొట్టి ఈ గడ్డమీద నాలుగు వేలమంది రక్తతర్పణ చేసింది కమ్యూనిస్టు యోధులేనని గుర్తు చేశారు.నిజం నిప్పులాంటిదని చరిత్రను వక్రీకరించే మతోన్మాదులకు ప్రజాక్షేత్రంలో ఎప్పటికైనా గుణపాఠం తప్పదని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని విస్మరించి మనువాద సిద్ధాంతాన్ని ఆచరిస్తుందని విమర్శించారు.వీర తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూములు భూస్వాముల నుండి పేదలకు పంచబడ్డాయని 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ప్రజలు ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి బిక్షపతి, బత్తిని వెంకన్న, ఐలన్న, గుడిశాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# చండీయాగం సందర్బంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన నల్ల శ్రీరాములు.

(నమస్తే హైదరాబాద్) పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు చండీయాగం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కలిసి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లొడంగి అశోక్, గనుపాక నాగరాజు,సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ మాసంపల్లి సాత్విక్,తదితరులున్నారు.



# ఇందిరా ఫెలోషిప్ సమావేశంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి.




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): రాహుల్ గాంధీ ఆలోచన విధానాల ప్రకారం రాజ్యాంగ స్ఫూర్తితో వనరులు, అవకాశాలు మరియు అధికార నిర్మాణాలలో యాభై శాతం వాటా సాధించటమే మహిళల లక్ష్యం – ఇందిరా ఫెలోషిప్ కో ఆర్డినేటర్ వై విజయ లక్ష్మి.శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి నివాసంలో ఇందిరా ఫెలోషిప్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా ఫెలోషిప్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిందే ఇందిరా ఫెలోషిప్ అని, మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా ఇందిరా ఫెలోషిప్ ని ఉత్తేజం చేస్తామని, ఇందిరా ఫెలోషిప్ ని నిర్మాణాత్మకంగా అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరా ఫెలోషిప్ కో ఆర్డినేటర్ వై విజయ లక్ష్మి మాట్లాడుతూ రాజకీయ రంగంలో మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ ప్రారంభించబడిందని, ఒక్క సంవత్సరం తక్కువ వ్యవధిలో 300 కంటే ఎక్కువ మంది సభ్యులు 28 రాష్ట్రాలు మరియు దేశవ్యాప్తంగా 350 బ్లాక్ లలో 31000 మంది సభ్యులతో 4300 శక్తి క్లబ్ లను స్థాపించారని, శక్తి అభియాన్ ఏర్పాటు మరియు నిర్వహణకు నోడల్ పాయింట్ గా పనిచేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాల ప్రకారం రాజ్యాంగ స్ఫూర్తితో వనరులు, అవకాశాలు మరియు అధికార నిర్మాణాలలో యాభై శాతం వాటా సాధించటమే మహిళల లక్ష్యంమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి మరియు ఇందిరా ఫెలోషిప్ మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేసిన డిజె సౌండ్స్ యూనియన్ అధ్యక్షులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన దేవరుప్పుల కొడకండ్ల పాలకుర్తి డీజే సౌండ్స్ యూనియన్ మండలాల అధ్యక్షులు ఎమ్మెల్యే యశస్వి రెడ్డికి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా డీజే సౌండ్స్ యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ, ఆనాటి నుండి ఈనాటి వరకు తెలంగాణ ఉద్యమం మొదలుకొని రాజకీయాల ప్రతి మీటింగ్ కు కీలకంగా వ్యవహరిస్తున్న డిజె సౌండ్స్ నేడు మూగబోతుంది, మా పై దయ తలచి నిబంధనలతో కూడిన పరిమితులతో కూడిన అనుమతులు ఇవ్వగలరని ఎమ్మెల్యే యశస్వి రెడ్డికి వినతి పత్రంఅందజేసిన డీజే సౌండ్స్ యూనియన్ న అధ్యక్షులు, తదితరులు ,కార్యక్రమంలో పాల్గొన్నారు,

# మేడిపల్లిలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం ప్రారంభం..!

ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ అమర్ సింగ్



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి) :హాపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌హాపరిధిలోని 13వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్" షోరూం ప్రారంభోత్సవంలోహాముఖ్య అతిథులుగా మేయర్ అమర్ సింగ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి వారితోపాటు హామేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ బి-బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి హాజరైనారుఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని మలబార్ గోల్డ్ %c% డైమండ్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ బి-బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మహిళలు,మలబార్ షో రూం యాజమాన్యం మరియు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు డ్రగ్స్, చైన్ స్నాచింగ్, సైబర్ క్రైమ్ లపై అవగాహన కల్పిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్




నమస్తే హైదరాబాద్ : మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో గ్రామ సెంటర్ వద్ద ఎస్ ఐ కృష్ణయ్య ప్రజలతో మాట్లాడుతూ డ్రగ్స్ , చైన్ స్నాచింగ్ , సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు . దాతల సహకారంతో గల్లీ గల్లీకి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు . అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు . అత్యవసర సమయంలో 100 కి కాల్ చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు , గ్రామ యువకులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కు హర్షం ప్రకటించిన టి జె యు జిల్లా అధ్యక్షులు షానూర్



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లా లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ప్రభుత్వం మానుకోవాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చిన సందర్భంగా వారికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు . అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్టుపై యూ పి పోలీసులు నమోదు చేసిన కేసును పరిశీలిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేశారు . జర్నలిస్ట్ అనే వ్యక్తికి విమర్శించడం , ప్రశ్నిచడం వారి డ్యూటీ అని అలా విమర్శించినంత మాత్రాన కేసులు పెట్టడం తప్పు అని వారి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి గాని కేసులు పెట్టడం కరెక్ట్ కాదు అని చెప్పి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిజానికి అండగా నిలిచిన దేశంలోనే అత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్. ఖాజా ఫసిఒద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దేవీ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధికి ఎంపికైన లబ్ధిదారులకు చెక్కులను స్థానిక శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు.ఎల్.బి.నగర్ నియోజక వర్గం పలు డివిజన్ల పరిధిలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన అనంతరం వారి యొక్క ఆర్థిక స్థితులు బాగాలేని కారణంగా వైద్యఫీజులు, మందుల ఖర్చులు భారమై కుటుంబ సభ్యులతో కలిసి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆశ్రయించారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేషెంట్లు చికిత్స పొందిన హాస్పిటల్స్ బిల్లులతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించడం జరిగింది. అనంతరం ఫండ్ ను మంజూరి చేయించడం కూడా ఆయన శృతి వహించారు . ఇలా లబ్ధిదారులుగా ఎంపికైన వారందరినీ శుక్రవారం తన క్యాంపు కార్యాలయానికి పిలిపించి చెక్కులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి%ఓ%'%ం ఇ% మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని,ఈ పథకం పేదలకు వరప్రదాయని అంటూ అభివర్ణించారు. ప్రతి పేదవాడికి నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుంది ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సదానంద్ రెడ్డి,జగదీష్ యాదవ్,బైర శంకర్,పండాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మూడురోజులు వర్షాలు.

తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. సోమవారం ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## వార్ధా చేరుకున్న ప్రధాని మోదీకి బంజారా మహిళల అపూర్వ స్వాగతం..



మహారాష్ట్రలో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. వాషిమ్ చేరుకున్న ఆయనకు సాంప్రదాయ రీతిలో మహిళలు ఘన స్వాగతం పలికారు. మహారాష్ట్ర పర్యటన సందర్భంగా రూ.56,000 కోట్లకు పైగా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. ముందుగా వాషిమ్‌కు వెళ్లిన మోదీ అక్కడ బంజారా హెరిటేజ్ మ్యూజియాన్ని ప్రారంభించారు. దీని తరువాత, అతను పోహ్రాదేవిలోని జగదాంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామ్‌రావ్ మహారాజ్ సమాధుల వద్ద నివాళులర్పించారు. అనంతరం థానేలో రూ.32,800 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.అంతకుముందు పోహ్రాదేవిలోని జగదాంబ మాత ఆలయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. వాషిమ్‌లోని సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామ్‌రావ్ మహారాజ్ సమాధి వద్ద ఆయన నివాళులర్పించారు. పోహ్రాదేవి మహారాష్ట్రలోని ప్రధాన మతపరమైన ప్రదేశాలలో ఒకటి. బంజారా కమ్యూనిటీ యొక్క గొప్ప వారసత్వాన్ని తెలిపే ఐదు అంతస్తుల బంజారా హెరిటేజ్ మ్యూజియాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ నవరాత్రుల పవిత్ర సమయంలో 18వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని విడుదల చేసే అవకాశం ఇప్పుడే లభించిందని అన్నారు. దేశంలోని 9.5 కోట్ల మంది రైతుల ఖాతాలకు రూ.20 వేల కోట్లకు పైగా నగదు బదిలీ అయ్యాయన్నారు. మహారాష్ట్రలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం మహారాష్ట్ర రైతులకు రెట్టింపు ప్రయోజనాలను అందిస్తోంది. నమో షెత్కారీ మహాసమ్మన్ నిధి యోజన కింద మహారాష్ట్రలోని 90 లక్షల మందికి పైగా రైతులకు సుమారు రూ.1900 కోట్లు అందించామన్నారు ప్రధాని మోదీ.సంచార, పాక్షిక సంచార వర్గాలకు సంక్షేమ బోర్డును కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సమాజంలోని సంస్కృతికి సరైన గుర్తింపునిచ్చేందుకు బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వాలు ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఆలోచన మొదటి నుంచీ పరాయిదే. బ్రిటిష్ పాలనలా ఈ కాంగ్రెస్ కుటుంబాలు కూడా దళితులను, వెనుకబడిన తరగతులను, గిరిజనులను తమతో సమానంగా పరిగణించడం లేదని ధ్వజమెత్తారు. భారతదేశాన్ని ఒకే కుటుంబం పాలించాలని కాంగ్రెస్ భావిస్తోంది. దీంతో ఎప్పుడూ బంజారాల పట్ల అవమానకరమైన వైఖరిని కొనసాగించారని మోదీ ఆరోపించారు. బంజారా హెరిటేజ్ మ్యూజియంపై అందరికీ అభినందనలు తెలియజేశారు ప్రధాని మోదీ. బంజారా సమాజం భారతదేశ సామాజిక జీవితంలో, భారతదేశ నిర్మాణ ప్రయాణంలో కీలక పాత్ర పోషించిందన్నారు. బంజారా సమాజం భారతదేశ ఆధ్యాత్మిక చైతన్యానికి అపారమైన శక్తిని అందించి, ఎందరో సాధువులను అందించిందని గుర్తు చేశారు. తరతరాలుగా, వందల వేల సంవత్సరాలుగా, ఈ సంఘం భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, పెంపొందిస్తూ వచ్చిందన్నారు. బంజారా హెరిటేజ్ మ్యూజియంపై అందరికీ అభినందనలు తెలియజేశారు ప్రధాని మోదీ. బంజారా సమాజం భారతదేశ సామాజిక జీవితంలో, భారతదేశ నిర్మాణ ప్రయాణంలో కీలక పాత్ర పోషించిందన్నారు. బంజారా సమాజం భారతదేశ ఆధ్యాత్మిక చైతన్యానికి అపారమైన శక్తిని అందించి, ఎందరో సాధువులను అందించిందని గుర్తు చేశారు. తరతరాలుగా, వందల వేల సంవత్సరాలుగా, ఈ సంఘం భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, పెంపొందిస్తూ వచ్చిందన్నారు. ప్రధాని మోదీ ఈరోజు నవరాత్రుల సందర్భంగా ఆలయంలో మాతా జగదాంబ ఆశీస్సులు పొందే భాగ్యం కలిగిందని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామ్‌రావ్ మహారాజ్‌ల సమాధిని కూడా సందర్శించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ ఇద్దరు మహానుభావులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్ననన్నారు మోదీ.. అంతకుముందు, ప్రధాని మోదీ శనివారం ఉదయం నాందేడ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ బీజేపీ నాయకుడు అశోక్ చవాన్ ఆయనకు స్వాగతం పలికారు. ఇది మహారాష్ట్రలో ప్రధాని ఒకరోజు పర్యటన. నాందేడ్ నుంచి హెలికాప్టర్‌లో పోహ్రాదేవికి వెళ్లారు. వాషిమ్ తర్వాత, అతను థానే, ముంబైలను సందర్శించారు. అక్కడ అతను అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి వ్యవసాయం, శుపోషణకు సంబంధించిన చేపట్టిన అనేక 23,300 కోట్ల రూపాయల విలువైన పథకాలను ప్రారంభిస్తాంచారు. రైతులకు సాధికారత కల్పిస్తామని తన వాగ్దానంలో భాగంగా, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద 18వ విడత రూ. 20,000 కోట్లను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు ప్రధాని పంపిణీ చేశారు. ఈ 18వ విడతతో ఇప్పటివరకు రైతులకు మొత్తం రూ.3.45 లక్షల కోట్లు పంపిణీ చేశారు. రూ.1,920 కోట్ల కంటే ఎక్కువ విలువైన వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఏఐఎఫ్) కింద 7,500కు పైగా ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేశారు. వీటిలో ప్రధానంగా కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీ మరియు పంట అనంతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. 1,300 కోట్ల టర్నోవర్‌తో 9,200 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను (%ఫీూూ%) కూడా ప్రధాని జాతికి అంకితం చేశారు. స్వదేశీ లింగ క్రమబద్ధీకరించిన వీర్యం సాంకేతికతను కూడా ప్రారంభించారు. రైతులకు సరసమైన ధరలకు లింగ-విభజన చేసిన వీర్యాన్ని అందించడం, దాని ధరను ఒక్కో మోతాదుకు దాదాపు రూ. 200కి తగ్గించడం ఈ చొరవ లక్ష్యం. ఆవుల కోసం "గౌచిప్", గేదెల కోసం "మహిషాచిప్" జన్యురూప సేవలతో పాటు అభివృద్ధి చేశారు. దీని ద్వారా జెనోమిక్ సెలక్షన్ ద్వారా మంచి నాణ్యమైన ఎద్దులను చిన్నవయసులోనే గుర్తించవచ్చు. ఇది కాకుండా, మహారాష్ట్రలో 'ముఖ్యమంత్రి సౌర్ క్రుషి వాహిని యోజన %-% 2.0' కింద 19 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఐదు సోలార్ పార్కులను కూడా ఆయన జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 'ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బహిన్ యోజన' లబ్ధిదారులను కూడా సత్కరించారు.

## బాదం తినడానికి సరైన సమయం ఏంటో తెలుసా..?



ఆరోగ్యాన్ని కాపాడుకేందుకు డ్రై ఫ్రూట్స్ తినాలని వైద్య నిపుణులు సూచిస్తుంటారు.. అలాంటి సూపర్‌ఫుడ్ లో బాదం ఒకటి.. బాదాన్ని రెగ్యులర్ గా తింటే శరీరానికి చాలా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. అయితే ఇందుకోసం బాదంపప్పును సరైన పద్ధతిలో సరైన సమయంలో తినడం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు.. బాదం పప్పులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, ప్రొటీన్, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే బాదం పప్పును అత్యంత ఆరోగ్యకరమైన డ్రై ఫ్రూట్స్‌గా పరిగణిస్తారు.బాదంను సాధారణంగా స్వీట్లు, డెజర్ట్‌లలో ఉపయోగిస్తారు. ఇదికాకుండా బాదంను పచ్చిగా, కాల్చిన లేదా నానబెట్టి తినవచ్చు. బాదంపప్పును తింటే ఎన్నో లాభాలు ఉన్నా.. సరైన సమయంలో తింటేనే శరీరానికి పోషకాలు అందుతాయని సూచిస్తున్నారు డైటీషియన్లు..

బాదం పప్పు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుండె జబ్బుల నివారణ: బాదంలో మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు ఆరోగ్యకరం. దీని రెగ్యులర్ వినియోగం చెడు కొలెస్ట్రాల్ (%ాణుూ%) ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ప్రధానంగా గుండె జబ్బులకు కారణమవుతుంది.బరువు తగ్గుతుంది: బాదంపప్పులో అధిక మొత్తంలో ఫైబర్, ప్రొటీన్లు ఉంటాయి. దీని కారణంగా ఆకలి నియంత్రణ చాలా కాలం పాటు సులభంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో బరువు తగ్గించే ఆహారంలో బాదంను చేర్చడం వల్ల అతిగా తినడాన్ని అరికట్టడంతోపాటు.. ఊబకాయం పెరగదు. బరువు నియంత్రణలో ఉంటుంది.

చర్మానికి ప్రయోజనకరం: బాదంపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, ఇతర పోషకాలు మెరిసే చర్మం కోసం సహాయపడతాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచి వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. బాదంపప్పును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం మెరుగుపడుతుంది.

జ్ఞాపకశక్తి బూస్టర్: బాదం మెదడుకు మంచి ఆహారంగా పరిగణిస్తారు. వీటిలో ఉండే రిబోఫ్లేవిన్, ఎల్-కార్నిటైన్ మెదడు అభివృద్ధి.. పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది జ్ఞాపకశక్తి, మానసిక చురుకుదనాన్ని మెరుగుపరుస్తుంది.

బలహీనత దూరమవుతుంది: బాదంపప్పులో జింక్, మెగ్నీషియం, విటమిన్ బి2 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. అటువంటి పరిస్థితిలో, వ్యాయామం తర్వాత లేదా ఎక్కువసేపు పనిచేసేటప్పుడు బాదంపప్పును తీసుకోవడం ఎనర్జీ బూస్టర్‌గా పనిచేస్తుంది.

బాదం తినడానికి సరైన మార్గం ఇదే..

బాదం పప్పు తినడానికి ఉదయం ఉత్తమ సమయంగా భావిస్తారు. ప్రతిరోజూ ఉదయం నీరు త్రాగిన తర్వాత, 3-4 బాదంపప్పులను నీటిలో లేదా పాలలో నానబెట్టి ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరంలోని అన్ని పోషకాలను బాగా గ్రహించడంలో సహాయపడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## ఎలక్ట్రిక్ స్కూటర్ కొనే వారికి గుడ్ న్యూస్.



ప్రస్తుతం అన్ని ప్లాట్ ఫాంలు, అన్ని రంగాల్లోనూ ఆఫర్ల జాతర నడుస్తోంది. దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో ప్రత్యేకంగా సేల్స్ ను అన్ని కంపెనీలు అందిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ ద్విచక్ర తయారీదారులు టీవీఎస్ కూడా పలు ప్రత్యేక డీల్స్ ను ప్రకటించింది. తన పోర్టు ఫోలియోలోని ఎలక్ట్రిక్ వేరియంట్ స్కూటర్ ఐక్యూబ్ పై ఈ ఫెస్టివల్ డిస్కౌంట్లను అందిస్తోంది. టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లపై రూ. 20,000 వరకూ పలు ప్రయోజనాలు లభిస్తున్నాయి. ఐక్యూబ్ 2.2కేడబ్ల్యూహెచ్, ఐక్యూబ్ 3.4 కేడబ్ల్యూహెచ్, ఐక్యూబ్ ఎస్ 3.4కేడబ్ల్యూహెచ్ వేరియంట్లపై ఈ ప్రత్యేకమైన ఆఫర్ అందుబాటులో ఉంది. ఈ కొత్త ఫెస్టివల్ డిస్కౌంట్ 2024 అక్టోబర్ 31 వరకూ అందుబాటులో ఉంటుంది.

టీవీఎస్ ఐక్యూబ్ ఫెస్టివ్ ఆఫర్లు..


టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్ కొనుగోలు చేస్తే రూ. 17,300 క్యాష్ బ్యాక్ వస్తుంది. దీనితో 2.2కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ. 89,999(ఎక్స్ షోరూం)కి తగ్గుతుంది. అదే సమయంలో ఐక్యూబ్ 3.4కేడబ్ల్యూహెచ్ వేరియంట్ పై రూ. 10,000 క్యాష్ బ్యాక్ లభిస్తుంది. దీనితో ఆ స్కూటర్ ధర రూ. 1.27లక్షలు(ఎక్స్ షోరూం)కి తగ్గుతుంది. అయితే టీవీఎస్ ఐక్యూబ్ 3.4కేడబ్ల్యూహెచ్ వేరియంట్ పై ఎలాంటి క్యాష్ బ్యాక్ ఉండదు కానీ ఐదేళ్ల వరకూ లేదా 70,000 కిలోమీటర్ల వరకూ ఎక్స్ టెండెడ్ వారంటీ లభిస్తుంది. దీని విలువ రూ. 5,999గా ఉంది. ఈ ఆఫర్లు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని టీవీఎస్ డీలర్ షిప్స్ వద్ద అందుబాటులో ఉంటుంది.

ఆ వేరియంట్‌కు ఆఫర్ లేదు..

ఇటీవల కొత్తగా లాంచ్ చేసిన టీవీఎస్ ఐక్యూబ్ ఎస్టీ వేరియంట్ పై మాత్రం ఎలాంటి ఆఫర్ లేదని కంపెనీ ప్రకటించింది. ఈ కొత్త వేరియంట్ 3.4కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ తో వస్తుంది. దీని ధర రూ. 1.55లక్షలు(ఎక్స్ షోరూం). అదే సమయంలో 5.1కేడబ్ల్యూహెచ్ ట్రిమ్ ధర రూ. 1.85లక్షలు(ఎక్స్ షోరూం) ఉంటుంది. అన్ని వేరియంట్లు గరిష్టంగా 78కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. వీటి రేంజ్ 75కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకూ వాటి బ్యాటరీ సామర్థ్యాన్ని బట్టి అందిస్తుంది. మార్కెట్లో ఏథర్, బజాజ్ చేతక్, యాంపియర్ నెక్సస్, ఓలా ఎస్1 ప్రో వంటి మోడళ్లు టీవీఎస్ ఐక్యూబ్ నకు పోటీగా ఉన్నాయి

## భారత్- బంగ్లాదేశ్ మొదటి టీ20 మ్యాచ్‌పై నీలినీడలు!

భారత్, బంగ్లాదేశ్ మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ రేపటితో ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆదివారం (అక్టోబర్ 6న) జరగనుంది. గ్వాలియర్‌లోని న్యూ మాధవరావ్ సింధియా క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. దాదాపు 14 ఏళ్ల తర్వాత ఈ మైదానంలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరుగుతోంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు హిందూ మహాసభ గ్వాలియర్ బంద్‌కు పిలుపునిచ్చింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా హిందూ మహాసభ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఆదివారం జరిగే మ్యాచ్‌ను కూడా అడ్డుకోనున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో హిందూ మహాసభకు మరికొన్ని సంస్థల మద్దతు లభించింది. హిందూ మహాసభ బుధవారం తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అధికారుల ప్రకారం, జిల్లా మేజిస్ట్రేట్, తన ఆదేశంలో, నిరసనలు, సోషల్ మీడియాలో వివాదాస్పద కంటెంట్‌ను వ్యాప్తి చేయడం నిషేధించారు. పోలీసు సూపరింటెండెంట్ సిఫారసు మేరకు జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ రుచికా చౌహాన్ ఇండియన్ సివిల్ సెక్యూరిటీ కోడ్ సెక్షన్ 163 కింద ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ ఆర్డర్ ప్రకారం



బౌండరీలో ఎవరైనా మ్యాచ్‌కు అంతరాయం కలిగించినా, మతపరమైన మనోభావాలను రెచ్చగొట్టినా చర్యలు తీసుకోనున్నారు. నివేదికల ప్రకారం, భద్రత కోసం స్టేడియం వెలుపల 1600 మంది పోలీసులను మోహరించారు.ఈ మైదానంలో మధ్యప్రదేశ్ లీగ్ టోర్నీ జరిగింది. ఆ తర్వాత ఈ మ్యాచ్‌లో పరుగుల వర్షం కురిసింది. అందుకే, ఇండియా బంగ్లాదేశ్ మ్యాచ్‌లోనూ అదే కనిపిస్తుంది. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ, 'జూన్‌లో ఆడిన 12 మ్యాచ్‌లలో, 200 పరుగుల మార్క్ నాలుగు సార్లు దాటింది. ఈ పిచ్ బ్యాటర్లకు బ్లా సహకరిస్తుంది. ఆదివారం నాటి మ్యాచ్‌లోనూ పిచ్ ఇలాగే ఉంటుంది. గ్వాలియర్‌లోని ఇదే మైదానంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ వన్డే క్రికెట్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించాడు. 2010లో జరిగిన ఈ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాపై భారత్ 153 పరుగుల తేడాతో విజయం సాధించింది. అప్పటి నుంచి ఈ మైదానంలో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గత కొన్నేళ్లుగా ఇండోర్‌లో మ్యాచ్‌లు జరుగుతున్నాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..